# సమాజ శ్రేయస్సుకు అక్షరాయుధం పాత్రికేయులే

**జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఎంఎల్ఏ మత్స్యరాస విశ్వేశ్వర రాజు అభినందనలు మత్స్యరాస విశ్వేశ్వర రాజు, పాడేరు నియోజకవర్గ శాసన సభ్యులు**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి** :సమాజంలో ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల సంక్లిష్టతలను నిష్పక్షపాతంగా విశ్లేషించి ప్రజలకు నిజాయితీతో కూడిన సమాచారం అందించే పాత్రికేయుల సేవలను మరువలేమని పాడేరు నియోజకవర్గ శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా పత్రికా రంగానికి సేవలందిస్తున్న అన్ని జర్నలిస్టులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జనహితమే ధ్యేయంగా, సమాజంలో మంచిచెడులను నిర్భయంగా బయటపెట్టి ప్రజాస్వామ్యానికి రక్షకులుగా నిలుస్తున్న మీడియా మిత్రులు ఎన్నటికీ వెలగని దీపస్తంభాలన్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజల సమస్యలకు అక్షరరూపంలో ధ్వని ఇస్తున్న పాత్రికేయుల సేవ చిరస్మరణీయమని పేర్కొన్నారు. "నిజాన్ని నిర్భయంగా చెప్పడమే పాత్రికేయ ధర్మం" ౦ ఎంఎల్ఏ విశ్వేశ్వర రాజు పాడేరు వంటి ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెచ్చే వారిలో జర్నలిస్టులు ముందుంటారని, వారిద్వారా వెలుగులోకి వచ్చిన అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తోందని ఆయన గుర్తుచేశారు. సమాచార యుగంలో మీడియాలో పారదర్శకత, బాధ్యతాయుతమైన జర్నలిజం మరింత అవసరమని చెప్పారు. జాతీయ పత్రికా దినోత్సవం రోజున ప్రజాస్వామ్య బలపట్టాలు అయిన పాత్రికేయులందరూ మరింత ధైర్యంతో, నిష్పక్షపాతంగా ప్రజల కోసం పనిచేయాలని ఆకాంక్షించారు. "సమాజ శ్రేయస్సు కోసం మీరు చేస్తున్న కృషికి నా వందనం" ౦ ఎంఎల్ఏ యువ జర్నలిస్టులకు ప్రోత్సాహం అందించి, పాడేరు నియోజకవర్గ అభివృద్ధి దిశలో మీడియా మిత్రులు నిర్మాణాత్మకంగా సహకరిస్తున్నారని ప్రశంసించారు. "మీరు రాసే ప్రతి అక్షరం ప్రజాస్వామ్యానికి శక్తి, సమాజానికి ప్రేరణ" అని ఎంఎల్ఏ తెలిపారు. జర్నలిస్టులకు మత్స్యరాస విశ్వేశ్వర రాజు సందేశం



"సమాజాన్ని మార్గనిర్దేశం చేసే శక్తి కలిగిన పాత్రికేయులందరికీ జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు. నిజం కోసం మీరు చేసే శ్రమ అమూల్యం." అని ఆయన అన్నారు.

# బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా పాడేరులో విగ్రహ ఆవిష్కరణ

**స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం పట్ల ఆందోళన ఆదివాసి జేఏసీ జిల్లా చైర్మన్ రామారావు దొర**

**స్థానిక ప్రజాసంఘాలను పక్కన పెట్టడం తప్పు రామారావు దొర ఆగ్రహం**

**సామాన్యుడి అస్త్రం పాడేరు** : భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా పాడేరులో నిర్వహించిన విగ్రహ ఆవిష్కరణపై ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ జిల్లా చైర్మన్ రామారావు దొర అసంతృప్తి వ్యక్తం చేశారు. విగ్రహ ఆవిష్కరణ జరగడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన ఆయన, కార్యక్రమ నిర్వహణలో స్థానిక రాజకీయ పార్టీలు, ఆదివాసి ప్రజాసంఘాలకు కనీస ప్రాధాన్యత ఇవ్వకపోవడం పట్ల తీవ్ర అభ్యంతరం తెలిపారు.

**"సమన్వయం మా చేతుల్లో వేదిక మాత్రం ఏకపక్షం"**

ఈ కార్యక్రమానికి ముందు అన్ని ఆదివాసి ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు పరస్పర సమన్వయంతో పనిచేశాయని, అయితే చివరికి సభా వేదికను ఏకపక్షంగా నిర్వహించడం అన్యాయం అని రామారావు దొర ఆవేదన వ్యక్తం చేశారు.

"అందరి ఉత్సవంగా నిర్వహించాల్సిన వేడుకను కొందరి వరకు మాత్రమే పరిమితం చేశారు" అని ఆయన పేర్కొన్నారు.

**జనజాతి గౌరవ దివస్ ప్రకటించిన కేంద్రానికి అభినందనలు**



కేంద్ర ప్రభుత్వం బిర్సా ముండా జయంతిని జనజాతి గౌరవ దివస్‌గా ప్రకటించడం పట్ల ప్రశంసలు వెల్లువెత్తాయి. అయితే, "ఆ స్ఫూర్తికి తగ్గట్టుగా అందరిని భాగస్వాములను చేయాల్సిన చోట, స్థానిక సంస్థలను పక్కన పెట్టడం విచారకరం" అని అన్నారు.

**"బిర్సా ముండా కేవలం ఒక వర్గానికే కాదు ఆదివాసి హక్కుల ప్రతీక"**

"బిర్సా ముండాను కొంతమందికే చెందిన నాయకుడిగా చూడడం తగదు.

ఆయన పోరాట స్ఫూర్తి, ఆదివాసి హక్కుల కోసం చేసిన అజరామరమైన పోరాటం అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది" అని రామారావు దొర స్పష్టం చేశారు.

**సమస్యల పరిష్కారానికి సరైన వేదిక అవసరం**

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజాసంఘాలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి ఉంటే, ఆదివాసుల సమస్యలు మరింత స్పష్టంగా చర్చకు వచ్చి ఉండేవని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఇటువంటి తప్పిదాలు జరుగకుండా ప్రభుత్వం, నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోబూడిద మాధవరావు సిరగం పార్థసారథి జగదీష్ తదితర ఆదివాసి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్వారీ పేరుతో విచ్చలవిడిగా బాంబ్ బ్లాస్టింగ్

**బాంబు పేలుడు తోటి ఇల్లు ధ్వంసమై ఎప్పుడు కూలీ పోతాయయో అని భయం భయం తోటి దిరిసిన పల్లి గ్రామస్తులు**

**న్యాయం కోసం బీర్సా ముండా ఉద్యమ స్ఫూర్తితో పోరాడుదాం**

**.... ఆదివాసి సంక్షేమ పరిషత్.**

**సామాన్యుడి అస్త్రం రంపచోడవరం**:ఆదివారం నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో రంపచోడవరం మండలం దిరిసినపల్లి గ్రామంలో బిర్సా ముండా 150వ జయంతోత్సవంలో సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించడం జరిగింది. అలాగే బిర్సా ముండా ఉద్యమ స్ఫూర్తిని ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను ఆదివాసి సంక్షేమ పరిషత్ దృష్టికి తీసుకురావడం జరిగింది. దిరిసిన పల్లి గ్రామం పక్కనే బాపనమ్మ క్వారీ సొసైటీ పేరుతో, మరియు కామోజీ రాజేశ్వరి పేరుతోటి రెండు మెటల్ క్వారీలు నిర్వహిస్తున్నారని. క్వారీ నిర్వహణ పేరుతో ఎటువంటి హెచ్చరిక లేకుండా విచ్చలవిడిగా బాంబు బ్లాస్టింగ్లు ఎప్పుడు పడితే అప్పుడు చేస్తున్నారని ఈ బాంబు బ్లాస్టింగ్ కారణంగా గ్రామంలో దుమ్ము పొగ జల్లటం జరుగుతుంది ఆ పొగ వలన ఊపిరి కూడా పీల్చుకోలేకపోతున్నామని గ్రామస్తుల ఆవేదన వ్యక్తపరిచారు, విచ్చలవిడిగా బాంబు బ్లాస్టింగ్ జరగటం వలన ఎంతో కష్టపడి సొంత ఖర్చులతో కట్టుకున్న ఇల్లు ధ్వంసం అవుతున్నాయని, ఎప్పుడు ఏ గోడ కూలుతుందని భయంతోటి బ్రతుకుతున్నామని పలువురు ఆదివాసులు తమ ఇళ్ళను ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులకు చూపించడం జరిగింది. ఇంత అన్యాయం జరుగుతున్న తమ గ్రామానికి ఎవరు న్యాయం చేయటం లేదని ఆదివాసి సంక్షేమ పరిషత్ సంఘం తరపున మాకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ ప్రజాభివృద్ధికి ఉపయోగపడని క్వారీ, ప్రజల ఆరోగ్యాన్ని పాడు చేసే క్వారీ, ప్రజల గృహాలను ధ్వంసం చేసే క్వారీ ఎవరికోసం నడిపిస్తున్నారని ఆయన అధికారులను, ప్రభుత్వాన్ని



ప్రశ్నించారు. స్థిర నివాసాలు కూలిపోయే పరిస్థితి వచ్చిన, ఆదివాసులు భయపడుతూ జీవించే పరిస్థితులు వచ్చిన ఒకపక్క నరసాపురంలోని బాధితులు క్వారీపై ఇదివరకే నుంచే ఎన్నో పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ఎటువంటి చలనం లేదని, నరసాపురం గ్రామానికి అంటే దిరిసినపల్లి గ్రామం 90 శాతానికి పైగా గృహాలు ధ్వంసం అయ్యాయని ఈ గ్రామ ప్రజలకు న్యాయం జరగాలంటే తక్షణమే క్వారీ నిలుపుదల చేయాలని క్వారీ వల్ల బాంబు బ్లాస్టింగ్ వల్ల నష్టపోయిన ఇళ్లకు ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ఇంతటితో వదిలిపెట్టబోమని గ్రామస్తుల సహకారంతోటి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. అదేవిధంగా ఆదివాసీల ఉద్దేశించి మాట్లాడుతూ క్వారీ అనేటటువంటిది ఆదివాసులకు అభివృద్ధికి తోడ్పడాలని , అదేవిధంగా ప్రజా ఆరోగ్యానికి పర్యావరణానికి ఎటువంటి హాని తలపెట్టకుండా ఉండాలని కానీ నర్సాపురం బోడకొండలో నడుస్తున్న రెండు మెటల్ క్వారీ వలన అటు ప్రజా ఆరోగ్యానికి నష్టం కలుగుతుంది ప్రజల ఆస్తులకు నష్టం కలుగుతుంది



పర్యావరణానికి కూడా నష్టం కలుగుతుందని కావున ఆదివాసి ప్రజలు ఈ విషయాన్ని గమనించి క్వారీ నిర్వాహకులు చెప్పే మాయమాటలకు లొంగిపోయి వాళ్లకి వత్తాసు పలికితే చేసేది ఏమీ లేదని, ప్రజలంతా ఐక్యతతో ఉంటేనే గ్రామానికి న్యాయం చేయగలమని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు బోరగా గంగరాజు దొర, పోడియం అరుణకుమారి, బల్లెం గంగా , వెంకటలక్ష్మి, పోడియం జోగమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు లో ఘనంగా ఆవిష్కృతమైన బిర్సా ముండా విగ్రహం

**ఒడిశా సీఎం మోహన్ చరణ్ చేతుల మీదుగా ఆవిష్కరణ ప్రాంతీయ ఆది వాసీల ఆశయాలకు ప్రతీక**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి** : పాడేరు మండలం చింతల వీధి గ్రామం ఆదివాసీ తేజస్వీ నాయకుడు, వీర ప్రత్యామ్నాయ పోరాట యోధుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా చరిత్రాత్మక ఘట్టానికి వేదికైంది. ఒడిశా ముఖ్యమంత్రివర్యులు మోహన్ చరణ్ తమ చేతుల మీదుగా బిర్సా ముండా విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి వినమ్రంగా నివాళులు అర్పించారు.

**ఈ సందర్భంగా సీఎం మోహన్ చరణ్ మాట్లాడుతూ,**

"బిర్సా ముండా ఈ భూమికి ధైర్యం, స్వాభిమానం, స్వాతంత్ర్య ప్రేరణలకు చిరస్థాయి చిహ్నం. గిరిజన సమాజాన్ని అణచివేతల నుండి విముక్తి చేసే మహా యోధుడు. ఇలాంటి మహనీయుడి విగ్రహ ఆవిష్కరణకు పాడేరు అదృష్టవంతం" అని పేర్కొన్నారు.

**విరాళంగా పాల్గొన్న ప్రజాప్రతినిధులు ప్రజల్లో విశేషోత్సాహం**

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి, వైద్య మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బిపిఎన్ మాధవ్, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ దున్నుదొర, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జీసీసీ చైర్మన్ శ్రావణ్ కుమార్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అదే విధంగా ప్రాంతీయ గిరిజనులు, ప్రజలు భారీగా హాజరై బిర్సా ముండా పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. విగ్రహ ఆవిష్కరణతో చింతల వీధి గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

**గిరిజనుల గౌరవ చిహ్నంగా నిలిచే విగ్రహం**

ప్రాంతీయ ప్రజలు మాట్లాడుతూ, "బిర్సా ముండా విగ్రహం మన చరిత్రకు, మన పోరాటానికి, మన ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుంది" అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, గిరిజన నృత్యాలు కూడా నిర్వహించారు. పాడేరు ప్రాంతం ఎప్పటి నుంచో గిరిజన ఉద్యమాల కేంద్రంగా పేరుగాంచిన నేపథ్యంలో, బిర్సా ముండా విగ్రహ ఆవిష్కరణ ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది.

## పాడేరు లో ఘనంగా బిర్సా ముండా విగ్రహ ఆవిష్కరణ

**ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాజీ చేతుల మీదుగా ఆవిష్కరణ నేతల సమక్షంలో జనసందోహం రాష్ట్ర టీడీపీ కార్యదర్శి, బొర్ర, నాగరాజు**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి** :అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం చింతల వీధి గ్రామంలో ఆదివాసీ ఉద్యమ ప్రజ్ఞానిధి, వీర విప్లవకారుడు ధీరోదాత్త బిర్సా ముండా విగ్రహాన్ని ఒడిశా ముఖ్యమంత్రివర్యులు మోహన్ చరణ్ మాజీ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పుష్పాహారాలు అర్పించి నివాళులు సమర్పించారు. గ్రామ ప్రజలు, ఆదివాసీ సంఘాలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "బిర్సా ముండా వంటి మహనీయులు దేశ స్వాతంత్ర్య పోరాటానికి కొత్త దిక్సూచులు చూపారు. వారి స్ఫూర్తి తరతరాలకు ఆదర్శం" అని పేర్కొన్నారు.

**అధికారరాజకీయ ప్రముఖుల హాజరుతో వేడుకకు విశిష్టత**

ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి, వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బి.పి.ఎన్. మాధవ్, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ దున్నుదొర, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జీసీసీ చైర్మన్ శ్రావణ్ కుమార్, రాష్ట్ర టీడీపీ డైరెక్టర్ బొర్రా నాగరాజు తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. పాడేరు, మలయగిరి ప్రాంతాల్లో బిర్సా ముండా స్ఫూర్తి గురించి నాయకులు ప్రత్యేకంగా ప్రస్తావించారు. స్థానిక ప్రజలు ఈ విగ్రహ ఆవిష్కరణను చారిత్రక ఘట్టంగా అభివర్ణించారు.

## నిడిగొండ గ్రామం సెయింట్ పీటర్స్ పాఠశాల లో శనివారం రోజున లెర్నర్స్ లెడ్ కాన్ఫరెన్స్ అండ్ సెమినార్ కార్యక్రమంలో విధ్యార్థుల యొక్క ప్రతిభను ప్రదర్శించారు



**సామాన్యుడి అస్త్రం జనగామ** : జనగామ జిల్లా, రఘునాథపల్లి మం, నిడిగొండ గ్రామం. సెయింట్ పీటర్స్ పాఠశాల లో శనివారం రోజున లెర్నర్స్ లెడ్ కాన్ఫరెన్స్ అండ్ సెమినార్ కార్యక్రమంలో విధ్యార్థుల యొక్క ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల ప్రతిభ పాఠశాలను స్వయంగా వీక్షించి విద్యార్థులను ఆనందించారు పాఠశాల అందించనున్న అత్యున్నత విద్యా ప్రమాణాలను విద్యార్థులలో కనిపించిన అభివృద్ధిని గూర్చి తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం అందించనున్న సర్వతీమా అభివృద్ధిని విశ్లేషించారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పిన్నింటి ఉపేందర్ రెడ్డి పిన్నింటి స్వాతి ఉపేందర్ రెడ్డి ప్రిన్సిపాల్ అపరాంజని ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు

